సుజాత కథ

మిస్. కె. మధుబాల

లేడీస్ క్లబ్ టెన్నిస్ కోర్టులో టెన్నిస్ ఆడి, అలసిపోయి, సుజాత కుర్చీలో కూర్చుంది. వంటినిండా చమట కారోంది. ఆమె స్వెట్టర్ ధరించింది. పక్క కుర్చీల్లో రమా, శ్రీప్రియ, పద్మ కూర్చుని వున్నారు. యింకా ఆట సాగుతోంది.

"ఏమిటి నీ ప్రోగ్రామ్?" అడిగింది పద్మ సుజాత వైపు చూస్తూ.

"కాస్సేపు విశ్రాంతి తీసుకొని యింటికి పోవడం" అంది సుజాత.

"అలా బీచ్‌కి వెళ్తే బాగుంటుంది" అంది శ్రీప్రియ.

"నాన్ సెన్స్, చలికాలంలో బీచ్ యేమిటి?" అంది రమా.

"కారులో వెళ్తే హాయిగా వుంటుంది" అంది శ్రీప్రియ.

"ఇవాళ వెళ్ళంలే. నాన్న ఒక అమెరికన్‌కి పార్టీ

యిస్తున్నాడు. నేను హోస్టెస్‌గా యింట్లో వుండాలి" అంది సుజాత.

"ఆల్వేస్ బిజీ బీయింగ్" అంది శ్రీప్రియ.

అప్పుడే మేరీ వచ్చి సుజాత పక్క కుర్చీలో కూర్చుంది.

"నాకొక డౌట్! సుజాత కారు డ్రయివర్ నిజంగా డ్రయివరేనా?" అడిగింది మేరీ.

"డ్రయివర్ కాక మరెవరు అనుకుంటున్నావు?" అంది రమా.

సుజాత నవ్వింది.

"మా డ్రయివర్ గోపీ, మేరీని బాగా ఆకర్షించి ఉంటాడు" అంది నవ్వుతూ.

"ఐ లైక్ హిమ్" అంది మేరీ నిర్మొహమాటంగా.

"గోపీ వస్తాదులా ఉంటాడు. సుజాతకు బోడీగార్డు!" అంది శ్రీప్రియా.

"సుజాత బోడీకిగార్డా, గండమా?" అడిగింది పద్మ.

అందరూ నవ్వారు.

"వాడు నాకు గార్డూకాదు, గండమూ కాదు! నాన్న నెలకు ఐదువందలు యిస్తున్నాడు. అందుకోసం వాడు పనిచేస్తున్నాడు" అంది సుజాత.

సుజాత కుర్చీలోంచి లేచి తన కారువైపు నడిచింది. స్నేహితురాళ్ళందరూ ఆమెతో వెళ్ళారు. డ్రయివర్ గోపీ వెనుక తలుపు తెర్చి పట్టుకున్నాడు.

సుజాత సీటుమీద కూర్చోబోతూ డ్రయివర్ గోపీ మీద పడింది. ఆమెను పట్టుకొని అతడు సీటుమీద కూర్చోబెట్టాడు.

"నన్ను డ్రాప్ చేస్తావా?" అంది మేరీ.

"గెటిన్" అంది సుజాత.

"నేనుకూడా తోవలో దిగిపోతాను" అది శ్రీప్రియ.

"నేనుకూడా" అంది రమా.

"నేనూ వస్తాను" అంది పద్మ.

శ్రీప్రియ, రమా, పద్మా వెనుక సీటుమీద కూర్చు న్నారు. మేరీ ముందు కూర్చుంది, డ్రయివర్ పక్కనే!

గోపీ కారును పోనిచ్చాడు. తగ్గు స్వరంలో వాళ్ళు మాట్లాడుకుంటు న్నారు. ఒకచోట మేరీ దిగింది. ఆమె సుజాతకు థాంక్స్ చెప్పి, డ్రయివర్ వైపు చూసింది.

"థాంక్స్ మిష్టర్ గోపీ!" అందామె.

"అతడికి థాంక్స్ చెప్ప నక్కరలేదు. డ్రయివర్ గో ఆన్" అంది సుజాత.

గోపీ కారును పోనిచ్చాడు.

"మేరీ యీస్ మాడ్!" అంది శ్రీప్రియ.

"ఆమె యింకా యెక్కువగా జీవితం చూడలేదు. డోంట్ బాదర్" అంది సుజాత.

మరోచోట శ్రీప్రియ, పద్మ, రమా దిగారు. కారు కదిలింది.

"మిస్ ఎక్కడికి కెళ్లాలి?" అడిగాడు గోపీ.

"ఇంటికి" అంది సుజాత.

గోపీ కారును పోనిచ్చాడు. ఆమె గోపీని గురించి ఆలోచించసాగింది.

ఆరు నెలలనుంచి అతడు డ్రయివర్ గా పనిచేస్తు న్నాడు ఎక్కువగా మాట్లాడడు. చెప్పింది వినయంగా చేస్తాడు. మనిషి యెప్పుడూ నీట్ గా వుంటాడు. మేరీ అన్నట్లు అతడిలో ఏదో ఆకర్షణ వుంది.

కారు యింటివైపు వేగంగా వెళ్తోంది. చీకటి పడింది.

రోడ్డు లైట్లు వెలుగుతున్నాయి.

"డ్రయివర్!" అందామె.

"చెప్పండి" అన్నాడతను.

"బీచ్ కి పద!" అందామె.

అతడు కారును ఆపాడు. వెనక్కి తిప్పి బీచ్ వైపు పోనిచ్చాడు. పదినిమిషాల్లో కారు బీచ్ కి చేరుకుంది. బీచ్ లోపల రోడ్డుమీద అతడు కారును ఆపాడు. కిందకు దిగి దూరంగా నుంచున్నాడు.

ఒంటరిగా ఆమె కారులో కూర్చుంది. కాస్సేపయ్యాక ఆమె కిందకు దిగింది.

"సముద్రం దాకా వెళ్దాం రా! ఒక్కతినీ వెళ్ళడం నాకు భయం" అందామె.

"అలాగే మిస్" అని అతడు ఆమె వెనకనే అడుగులు వేశాడు.

కెరటాలు హోరుమంటూ ముందుకొస్తున్నాయి. ఆమె కాళ్ళు కడుక్కుంటోంది. అతడు వెనక నిలబడ్డాడు. పెద్ద కెరటం ముందుకొచ్చింది. అది కొట్టడంవలన ఆమె వెనక్కి పడబోయింది.

వెనుకనున్న గోపీ ఆమెను తన చేతులతో పట్టుకున్నాడు. నురగలు కక్కుతూ కెరటం వెనక్కి పోయింది. ఆమె యింకా అతడి చేతుల్లోనే వుంది. ఆమె తీయగా నవ్వింది. అతడిని కౌగలించుకుంది.

అతడు పైకి చూశాడు. పూర్ణచంద్రుడు ఆకాశంలో ప్రకాశిస్తున్నాడు. అతడు నలువైపులా చూశాడు. యెవ్వరూ సమీపంలో లేరు. చలిలో అతడి ఒళ్ళు వేడెక్కింది. అతడామె ఎర్రటి పెదిమలవంక చూశాడు. ఆమె వక్షోజాలు ఎత్తుగా అగుపిస్తున్నాయి.

ఉద్రేకంతో అతడామెను కౌగలించుకొని ఆమె ఎర్రటి పెదిమలను బలంగా ముద్దెట్టుకొన్నాడు. ఆమె చేతుల్తో అతడిని చుట్టేసింది. ఇద్దరూ తడి నేలమీద పడ్డారు. అతడామెను పదేపదే ముద్దెట్టుకొన్నాడు.

అమాంతంగా ఆమె లేచింది.

"డ్రయివర్. ఏమిటి నువ్వు చేసేది?" అర్చిందామె.

అతడిలో వేడి రగుల్కొంది. అతడామెను వదల్లేదు. ఆమె మీదపడి, నొక్కేస్తూ ఆమెను ముద్దాడుతున్నాడు.

ఆమె అతడిని తోసేసింది. వేగంగా కారువైపు నడిచింది. వెనకనే అతడు వెళ్ళాడు. స్టీరింగ్ వీల్ వెనక అతడు కూర్చున్నాడు. వెనక్కి తిరిగి ఆమె వైపు చూశాడు.

"మిస్ సుజాతా, నేను బి.ఏ. పాసయ్యాను. ఎక్కడా ఉద్యోగం దొరక్క మీ దగ్గర డ్రయివర్ గా చేరాను. ఐ లవ్ యు!" అన్నాడతను.

ఆమె మాట్లాడలేదు. అతడు అలాగే కూర్చుని వున్నాడు.

"డ్రయివర్, కారు ప యింటికి పోనీ!" అందామె.

కారు స్టార్ట్ అయింది. కదిలింది. వేగంగా కారును అతడు ఆమె యింటికి పోనిచ్చాడు.

2

తండ్రి హరిప్రసాద్ ఆమె రాకకోసం యెదురు చూస్తున్నాడు.

పోర్టికోలో ఆగిన కారులోంచి ఆమె దిగింది. ఆమె ఏడుస్తూ హాల్లోకి పరుగెత్తింది. వెనకనే వెళ్ళాడు తండ్రి.

సోఫాలో కూర్చుని ఆమె ఏడుస్తోంది. పక్కనే కూర్చుని ఆమెమీద అతడు చెయ్యివేశాడు.

"ఏమిటమ్మా, ఏమైంది?"

"డ్రయివర్ గాడు నన్ను ముద్దెట్టుకొన్నాడు. బలంగా కౌగలించుకొన్నాడు" అందామె.

"వాడి తోలు వల్చేస్తాను!" అని తండ్రి బయటకు పరుగెత్తాడు.

ముందు వరండాలో గోడ మేకుకు వేళ్లాడుతున్న కమ్చీని అతడు తీసుకొన్నాడు.

డ్రయివర్ని పిల్చాడు. గోపీ అతడి ముందుకు వచ్చాడు. యజమాని కోపాన్ని, చేతిలో వున్న కమ్చీని చూసి అతడు తృళ్ళిపడ్డాడు.

"డాంగ రాస్కల్, నా పిల్లను కౌగలించుకొని ముద్దెట్టుకొంటావా? ఎన్ని గుండెలురా నీకు!" అని కమ్చీతో అతడిని నాలుగుసార్లు ఛల్ ఛల్ న కొట్టాడు.

డ్రయివర్ గోపీ బాధతో వెనక్కు కదిలాడు. అర డజన్ మంది నౌఖర్లు అక్కడ గుమిగూడారు.

అందరూ భయంతో యజమానివైపు చూస్తున్నారు.

తనవైపు వచ్చిన కమ్చీ కొనలను గోపీ పట్టుకొన్నాడు.

"పొమ్మంటే పోతాను. నన్ను కొడితే వూరుకోను!" అరిచాడతను.

"తిండిలేని ముష్టి వెధవా, నువ్వేం చేయగలవు?" అరిచాడు హరిప్రసాద్.

వరండాలో నిలబడి సుజాత అంతా వింతగా చూస్తోంది. ఇదంతా ఆమెకు తమాషాగా కనిపిస్తోంది.

"తిండి లేకపోవచ్చు, కాని మానమర్యాదలు నాకు లేకుండా పోలేదు" అన్నాడు డ్రయివర్.

హరిప్రసాద్ తలెత్తి నౌఖర్లవైపు చూశాడు.

"గోపీని చావగొట్టండి! తర్వాత మీరు నన్ను కల్సు కొంటే బహుమతి యిస్తాను" అన్నా డతను.

అందరు నాఖుర్లూ గోపీవైపు కదిలారు.

"ఆగండి!" అర్చాడు గోపీ.

వాళ్ళు ఆగారు.

"మీరు నాలాంటి నాఖుర్లే. అతడికి బానిసలై, డబ్బు కోసం కక్కురిపడి నన్ను కొట్టకండి! నన్ను కొట్టడం మిమ్మల్ని మీరు కొట్టుకున్నట్లే! నేను చేసిన తప్పేమిటో చెప్పితే తగిన శిక్షను నేను అనుభవిస్తాను" అన్నాడు గోపీ.

"వాడికి బాగా కొమ్ములొచ్చాయి! ఇక్కడికొచ్చి నపుడు చిరిగిన గుడ్డల్లో, చింపిరి జుత్తుతో వున్నాడు. నేను పెట్టిన తిండి తిని పోతులా బలిశాడు. వేషం మారింది. వీడు ఏం చేశాడో నా కూతుర్ని అడగండి!"

నాఖుర్లు సుజాతవైపు చూశారు. ఆమె యేడవడం ప్రారంభించింది.

"దొంగనాకొడుకు యేదో చేసుంటాడు. లేకపోతే నా తల్లి యేడుస్తుందా?" అన్నాడు పుల్లయ్య.

"చెప్పలేక ఆమె ఏడుస్తోంది" అన్నాడు నల్లయ్య.

అందరూ గోపీమీదపడి కొట్టసాగారు. గోపీ మాటలను ఎవ్వరూ వినలేదు. రక్తం మడుగులో గోపీ నేలమీద పడున్నాడు.

"చచ్చాడు! ఇప్పుడేం చెయ్యాలి?" అడిగాడు పుల్లయ్య.

"సముద్రం వొడ్డున పారేసిరండి! యే గూండాలో వాడిని చంపారని పోలీసులు అనుకుంటారు" హరిప్రసాద్ సలహా యిచ్చాడు.

జేబులోంచి మూడువేలుతీసి అతడు వాళ్ళకిచ్చాడు.

"ఈ డబ్బు పంచుకోండి! కారులో తీసుకుపోయి పారేసిరండి" అన్నాడు హరిప్రసాద్.

గోపీని వాళ్ళు కారులో సీటుమీద పడేశారు. అందరూ కారులో కూర్చున్నారు. పిచ్చయ్య కారును బీచ్ వైపు పోనిచ్చాడు.

3

ఆరుగురు నౌఖర్లూ అతడిముందు చేతులు కట్టుకొని నిలబడ్డారు.

"పోలీసులు ఒకవేళ యిక్కడికొస్తే మీరు నోరు విప్పకండి. వాళ్ళ గొడవ నేను చూసుకుంటాను" అన్నాడు హరిప్రసాద్.

"అలాగే, సార్" అన్నారు వాళ్ళు.

"జరిగిన దాన్ని గురించి ఎక్కడా మాట్లాడకండి. మాట్లాడితే మీరే యిరుక్కుంటారు" అని అతడు హెచ్చరించాడు.

ఆనాటి సాయంత్రం స్నేహితురాళ్ళతో సుజాత బీచ్‌కి వెళ్ళింది. అందరూ కొత్త డ్రయివర్ వైపు ఆశ్చర్యంగా చూశారు.

"ఆ డ్రయివర్ ఏమయ్యాడు?" అడిగింది మేరీ.

"డోంట్ ఆస్క్ నా!" అంది సుజాత.

అందరూ యిసుకలో కూర్చున్నారు. ఇంకా చీకటి పడలేదు. దూరంలో వుంది సుజాత కారు. డ్రయివర్ కూనయ్య కారు పక్కనే కూర్చుని వున్నాడు.

హరిప్రసాద్ సేవలో కూనయ్య వెంట్రుకలు తెల్లబడి పోయాయి. అతడి వయస్సు 60 దాటింది.

సుజాత అందరివైపూ నవ్వుతూ చూసింది.

"నిన్న ఏం జరిగిందో తెలుసా?"

"ఏం జరిగింది?" అడిగింది శ్రీప్రియ.

"మీరు దిగాక నేను కారులో బీచ్‌కి వెళ్లాను...."

"బీచ్‌కి వెళ్ళావా?" అంది శ్రీప్రియ.

"అనుకోకుండా వెళ్ళాను" అంది సుజాత.

"డ్రయివర్ గోపీ యేమయ్యాడు?" అడిగింది మేరీ.

"నాన్న వాడిని పొమ్మన్నాడు."

"ఎందుకో!" అంది పద్మ.

"వాడి చూపు ఎప్పుడూ నామీదే వుంటోంది. ఇరవై యేళ్ళ కుర్రాడు అలా నావైపు చూడ్డం నాకు నచ్చలేదు. నాన్నతో చెప్పాను."

మేరీ పకపక నవ్వింది.

"నీ అందాన్ని చూసి ఆనందించే హక్కు కూడా మొగాడికుండ కూడదా? రోడ్డుమీద అందమైన స్త్రీలు నడిచిపోతూంటే ఎందరో చూసి ఆనందిస్తారు. దానిలో తప్పేముంది?" అడిగింది మేరీ.

"అతడి చూపుల్లో ఆకలి మండుతూ అగుపిస్తుంది. అటువంటి వాడు నన్ను ఏమైనా చేస్తాడు" అంది సుజాత.

"నువ్వు అవకాశమిస్తేగాని యే నౌఖరూ హద్దుమీరి వెళ్ళడు" అంది మేరీ.

"నీకు నౌఖర్లతో అనుభవం తక్కువ. మీ ఇంట్లో నౌఖర్లు లేరుగా!" అంది పద్మ.

"నేను సుజాతలా కోటీశ్వరుడి కూతుర్ని కాను. పద్మా, నువ్వూ నాలాంటి దానివే" అంది మేరీ.

"పోనిద్దురూ, గోపీని గురించి మనం కొట్టుకు చావడ

మెందుకు?" అంది రమ.

"నిన్న బీచ్‌లో యేదేనా జరిగిందా?" అడిగింది మేరీ.

"పెద్ద కెరటం నన్ను కొట్టింది. నేను వెనక్కి పడ్డాను. గోపీ నన్ను గట్టిగా పట్టుకొన్నాడు" అంది సుజాత.

"కారు ప్రక్కన వుండవలసిన గోపి నీ వెనుక సముద్రపు ఒడ్డున ఎందుకున్నాడు?" అడిగింది మేరీ.

"వాడు నా వెనుక నే వచ్చాడు" అంది సుజాత.

"నువ్వు అతడిని రమ్మన్నావా?" మేరీ ప్రశ్నించింది.

"పబ్లిక్ ప్రాసిక్యూటర్లా అడుగుతుంది మేరీ" అంది శ్రీప్రియ.

"నే నెందుకు రమ్మంటాను? వస్తేరా అన్నాను" అంది సుజాత.

"అలా అనడం వలన అతడు వచ్చుంటాడు. నువ్వు కిందపడకుండా పట్టుకున్నాడు. అందులో తప్పేముంది?" అడిగింది మేరీ.

"నన్ను ముద్దెట్టుకోడం తప్పు కాదా?"
సుజాత ఆలోచించకుండా అడిగింది.

"కథ అంతవరకూ వెళ్ళిందా?" అంది శ్రీప్రియ.

"ఇద్దరం కిందపడ్డాం, తడి యిసుకమీద. అతడి కౌగిట్లో నేనున్నాను. ఎన్నిసార్లో అతడు నన్ను ముద్దెట్టుకున్నాడు" అంది సుజాత.

"అంత చేసినా నువ్వు వూరుకున్నావు. నీ మౌనాన్ని అంగీకారంగా భావించాడతను" అంది మేరీ.

"నేను వూరుకోలేదు. లేచాను. ఏమిటి చేస్తున్నావని అడిగాను. నన్ను వాడు ప్రేమిస్తున్నాడట. వాడు బి.ఎ.

పాసయ్యాడట. ఎక్కడా వుద్యోగం దొరక్క మా దగ్గర డ్రయివర్ గా చేరాడట!"

"పూర్ లవర్! ఇప్పుడు అతడి జీవితం మళ్ళా స్క్వేర్ A లో పడింది. మునుపటిలాగే ఉద్యోగం లేదు" అంది మేరీ.

"దానికి నేనేం చెయ్యగలను? తప్పు చేస్తే మా నాన్న వూరుకోడు. తన్ని తగలేస్తాడు" అంది సుజాత.

"పాపం, అతడిని మీ నాన్న కొట్టాడా?" అడిగింది మేరీ.

"జరిగింది యెవ్వరికీ చెప్పకు!" అని తండ్రి హెచ్చరించడం ఆమెకు జ్ఞాపకమొచ్చింది.

"కొట్టలేదులే. జీతం సెటిల్ చేసి వెళ్ళిపొమ్మన్నాడు."

మేరీ ఆమెవైపు సూటిగా చూసింది.

"సుజాతా, నువ్వు అతడిని ప్రోత్సహించావు. అతడు ఏం చేసినా వూరుకొని అమాంతంగా అతడికి యెదురు తిరిగావు. నేనే జడ్జినైతే నిన్ను కూడా శిక్షించేదాన్ని" అంది మేరీ.

"చీకటి పడింది. పోదాం పదండి" అంది పద్మ.

అందరూ లేచారు. కారు దగ్గరకు నడిచారు. డ్రయివర్ కూనయ్య యిసుకలో నిద్రపోతున్నాడు. సముద్రపు హోరులా వినిపస్తోంది అతడి గుర్రు.

రమ అతడిని తట్టిలేపింది. అతడు లేచి కూర్చున్నాడు. వాళ్ళవైపు చూశాడు.

"నిద్ర మత్తు పోయిందా?" అడిగింది సుజాత.

"రాత్రి నిద్రలేదమ్మా. నా ఆఖరి కూతురిక్కి జ్వరం తగిలింది."

"పద, పోదాం" అంది సుజాత.

అందరూ కారులో కూర్చున్నారు, మేరీ తప్ప. ఆమె బయట నిలబడే వుంది.

"నేను యింటికి నడిచిపోతాను. మీరు వెళ్ళండి" అంది మేరీ.

"డ్రయివర్ గోపీ లేడనా?" అడిగింది శ్రీప్రియ.

"కావాలంటే అలా అనుకోవచ్చు" అంది మేరీ.

"మేరీ కమ్యూనిస్టు, డ్రయివర్లన్నా, కండక్టర్లన్నా అభిమానం యెక్కువ" అంది శ్రీప్రియ.

"కొంపదీసి యీ ముసలి డ్రయివర్ని ప్రేమిస్తావా?" అడిగింది పద్మ.

పద్మవైపు మేరీ సూటిగా చూసింది.

"కూతురులా అతడిని ప్రేమించడంలో తప్పులేదు" అంది మేరీ.

"మీ మాటల్తో నాకు పిచ్చెక్కుతోంది. డ్రయివర్, పద!" అంది సుజాత.

కూనయ్య కారును పోనిచ్చాడు. మేరీ మెయిన్ రోడ్డు మీదకు నడిచింది.

4

జిమ్‌ఖానా క్లబ్ కాంపౌండులో ఎన్నో కార్లు ఆగి వున్నాయి. గేటు దగ్గర వాచ్‌మన్ పచార్లు చేస్తున్నాడు. కార్లలో లోపలకు వెళ్ళేవారికీ, బయటకు పోయేవారికీ వాచ్‌మన్ సలామ్ చేస్తున్నాడు.

గోవింద్ మెహతా బాగా స్కాచ్ విస్కీ సేవించి కారులో కూర్చుని తలుపు మూశాడు. కారును స్టార్టు చేసి బయటకు పోనిచ్చాడు.

రోడ్డు లైట్లు వెలుగుతున్నాయి. జనసంచారం లేని అడవుల్లో రోడ్డమ్మట కారు పోతోంది.

ఏదో కత్తి కొన అతడి మెడమీద మెల్లిగా అదిమినట్లనిపించింది.

"రాస్కెల్, ఏదేనా చేస్తే యిది నీ మెడలో దిగిపోతుంది. నీ దగ్గరున్న డబ్బంతా నాకిచ్చేయి!" అంటో భయంకర కంఠం.

మెహతా ఒక బాగ్‌ను వెనక్కి అందించాడు. ఎవరో బాగ్‌ను తీసుకున్నారు.

"అందులో యాభై వేలుపైన వుంటుంది" అన్నాడు మెహతా.

"నీ వాచ్, పార్కర్ పెన్ను, మెళ్ళోని గొలుసు యిచ్చేయి."

మెహతా కారును ఆపి అన్నీ తీసియిచ్చేశాడు.

"కారును పోనీ! ఎక్కడ ఆపాలో నేను చెప్తాను" అందా కంఠం వెనకనుంచి.

మెహతా కారును పోనిచ్చాడు. ఒక ఆటో పక్కనే కారు ఆగింది.

"నా గురించి రిపోర్టు చేస్తే నీ యింటికొచ్చి నిన్ను చంపుతాను!" అని ఒకతను కిందకు దిగాడు. అతడివైపు మెహతా పరీక్షగా చూశాడు.

"పో!" అరిచాడతను.

మెహతా కారును పోనిచ్చాడు. ఆటోలో కూర్చుని ఆ వ్యక్తి మరోవైపుకు మాయమయ్యాడు.

ఆ వ్యక్తి మూడు ఆటోలు మారి, ఒకచోట దిగాడు. తోవలో వైన్ షాపుంది. ఒక విస్కీ బాటిల్ కొన్నాడు. పక్క హోటల్లో బ్రెడ్, కేక్స్, చిప్స్ కొన్నాడు. కొంతదూరం నడిచి అతడు ఒక యింట్లోకి ప్రవేశించాడు.

తాళంతీసి లోపలకు వెళ్ళి తలుపు మూశాడు. చిన్న

హోలు. అతను పడగ్గదిలోకి చేరుకున్నాడు.

సోఫాలో కూర్చుని టైమ్ చూశాడు. పదిన్నర కావస్తోంది.

విస్కీ తాగుతూ అతడు బ్రెడ్ స్లయిసెస్, చిప్స్ తింటున్నాడు. అతడికి బాగా ఆకలిగా వుంది.

ఆలోచిస్తూ అతడు విస్కీ సేవిస్తున్నాడు. వారం రోజులపాటు అతడు గోవింద్ మెహతాను గమనిస్తూ వచ్చాడు. లైసెన్సులేని బుకీగా గుర్రప్పందాలకు అనేకమందినుంచి బెట్లు స్వీకరించి, గుర్రాలు నెగ్గితే మెహతా వాళ్ళకు డబ్బిస్తూ వుంటాడు. ఓడిపోయిన గుర్రాలమీద పందాలు కట్టినవాళ్ళు యిచ్చిన డబ్బంతా అతడిదే.

ఇల్లీగల్ బుకీగా మెహతా లక్షలు గడించాడు. ఇద్దరు భార్యలను యింట్లో వుంచుకొని హాయిగా జీవితం సాగిస్తున్నాడు.

గ్లాసులోని విస్కీని తాగేసి అతడు తనకు మెహతా యిచ్చిన బాగ్‌ను తెరిచాడు. నోట్లను లెక్కపెట్టాడు. యాభై ఆరు వేలుంది.

అతను లక్షలుంటాయని వూహించాడు. కాని అంతగా బాగ్‌లో లేదు!

సిటిజన్ వాచ్, పార్కర్ పెన్ను, బంగారం గొలుసు—వీటిని తను వీలైనంత త్వరగా అమ్మేయాలి!

గ్లాసులో అతడు మళ్ళా విస్కీ పోసుకున్నాడు. కొద్దిగా నీళ్ళు కలిపాడు. సగంపైన గడగడ తాగేశాడు. ఒళ్ళు వేడెక్కింది. వుషారుగా వుంది.

ఎవరో తలుపును తట్టారు. అతడు వులిక్కిపడ్డాడు. పాంటుజేబులో వున్న కత్తిని తడిమిచూశాడు. ధైర్యంగా

వెళ్ళి తలుపు తెరిచాడు.

ఎదురుగా నిలబడివున్నాడు పక్కింటి పరంధామయ్య. రిటైరు పోస్టుమాస్టర్!

"మీరా?" అన్నాడతను.

"ధర్మరాజుగారూ, ఆలస్యంగా మిమ్మల్ని లేపినందుకు నన్ను క్షమించండి! నా మనవడి ఒళ్ళు జ్వరంతో వేడిగా వుంది. మీ దగ్గర థర్మామీటర్ వుందా?"

అతడు లోపలకు వెళ్ళాడు. థర్మామీటర్ తెచ్చి అతడికిచ్చాడు.

"జ్వరం తగ్గినదాకా మీ దగ్గర వుంచుకొని తర్వాత యివ్వండి" అన్నాడతను.

"ధర్మరాజుగారూ, చాలా థాంక్స్" అని అతడు వెళ్ళిపోయాడు.

అతడు తలుపు మూశాడు. గడియలన్నీ బిగించాడు. వెళ్ళి సోఫాలో కూర్చున్నాడు.

ఇరుగు పొరుగు వాళ్ళకు తను ధర్మరాజు! యెంతో ప్రేమతో వాళ్ళు తనని చూస్తారు!

అతడు తనలో తను నవ్వుకున్నాడు. గోవింద్ మెహతా తన గురించి పోలీసు రిపోర్టు యిస్తాడా? యివ్వడు. అతడు తనలాగే మరోరకమైన దొంగ!

గ్లాసులోని విస్కీని తాగేసి అతడు మళ్లా పోసుకున్నాడు. బాటిల్ వంక చూశాడు. సగంపైన విస్కీ అయిపోయింది. తనలా తాగుతూ వుంటే బాటిల్ తొందరగా ఖాళీ అవుతుంది.

అతడు ఆలోచిస్తున్నాడు. అంత నిషాలో అతడి మెదడు యింకా ఆలోచించగలుగుతోంది. గదిలోని వస్తువులు లీలగా అతడికి కనిపిస్తున్నాయి.

అద్దం ముందు అతడు నిలబడ్డాడు. పక్కకు పడబోయి తూలి ఆపుకున్నాడు. ఎన్ని మచ్చలున్నా అతడి మొహం యింకా బాగానే వుంది.

తను ప్లాస్టిక్ సర్జన్ పరంజోతిని కల్సుకోవాలి. అతడు తన రూపాన్ని మార్చగలడేమో కనుక్కోవాలి!

బయట వాన కురుస్తోంది. అతడు కిటికీద్వారా బయటకు చూశాడు. పక్క యింట్లోనివాళ్ళు నిద్రపోతున్నారు.

ఎవ్వరూ తనలా మేల్కొని వుండరేమో! గ్లాసులోని విస్కీని అతడు తాగేశాడు. సోఫాలో పడిపోయాడు. నిద్ర ముంచుకొచ్చేసింది.

5

జై పాల్ రెడ్డి వెనుక సీటు మీద వెనక్కువాలి కూర్చుని, సిగరెట్ వెలిగించాడు. పొగ వదుల్తూ స్వేచ్ఛగా ఊపిరి పీల్చాడు.

తన భార్య పంజరంలోంచి తను బయటపడ్డాడు. వారం రోజులు బెంగుళూరులో హాయిగా రేవతితో కాలం గడపొచ్చు!

ట్రంక్ రోడ్డమ్మట కారు వెళ్తోంది. యూనిఫామ్డ్ డ్రయివర్ కారును పోనిస్తున్నాడు.

"రహీమ్, రోడ్డు వారగా కారాపు! కొంచెం పనుంది" అన్నాడు జై పాల్ రెడ్డి.

కారు స్పీడు తగ్గింది. జై పాల్ రెడ్డి ఆలోచిస్తున్నాడు. తన లెదర్ బాగ్ లో యాభై లక్షలు బ్లాక్ మనీ వుంది. ఇది తను రేవతికి యివ్వాలి! ఆటుపై జీవితాంతం ఆమె తనదై వుంటుంది!

చింత చెట్టుకింద కారు ఆగింది. జై పాల్ రెడ్డి కిందకు

దిగాడు. డ్రయివర్ వైపు చూశాడు.

అతడు ఉలిక్కిపడ్డాడు.

"నువ్వు రహీమ్ కాదు. ఎవరు నువ్వు?" అడిగాడు జై పాల్ రెడ్డి.

"నేను రహీమ్ తమ్ముడిని, సార్. అతడికి జ్వరం. అందుకని కంపెనీకి సెలవు పెట్టి నేను వచ్చాను" అన్నాడతను.

"అది మొదట చెప్పలేదే!"

"నేను చెప్పేలోపలే మీరు గుర్తించారు" అన్నాడతను నవ్వుతూ.

"నీ పేరు?"

"నజీర్" అన్నాడతను.

జై పాల్ రెడ్డి దూరంగా వెళ్ళిపోయాడు. డ్రయివర్ కారును స్టార్టుచేసి వెనక్కి తిప్పి వేగంగా పోనిచ్చాడు.

జై పాల్ రెడ్డి ఉలిక్కిపడుతూ లేచాడు.

"నజీర్, ఎక్కడికి పోతున్నావు?" అర్చాడు.

డ్రయివర్ జవాబివ్వలేదు. కారు దూరంలో మాయమయ్యింది. జై పాల్ రెడ్డి బస్సులో మద్రాసు చేరుకున్నాడు.

"ఏమిటి తిరిగొచ్చేశారు?" అందతని భార్య.

"డ్రయివర్ నన్ను మోసంచేశాడు, రహీమ్‌కి బదులు వాడి తమ్ముడు వచ్చాడు. వాడు నన్ను ట్రంక్ రోడ్డుమీద వదిలేసి వెళ్ళిపోయాడు కారులో" అన్నాడతను.

"వాడు రహీమ్ తమ్ముడు కాదేమో!" అందామె.

ఆమె చెప్పింది విని అతడు తృళ్ళిపడ్డాడు. ఆ ఆలోచన అతడికింతవరకూ తట్టలేదు. అయినా తను వెళ్ళి కనుక్కోవాలి!

మరో కారులో జైపాల్ రెడ్డి రహీమ్ ఇంటికి వెళ్లాడు. కారు హారన్ని రెండుసార్లు నొక్కాడు. రహీమ్ పరుగెత్తుకొచ్చాడు.

"మీరా, సార్?" అన్నాడు రహీమ్.

"ఇవాళ ఎందుకు డ్యూటీకి రాలేదు?" అడిగాడు రెడ్డి.

"ఇవాళ రావద్దని మీరు కబురు పంపారుగా?" అన్నాడు రహీమ్.

"ఎవరు చెప్పారలా?"

"మీ నౌఖరు దేవదాస్, సార్."

"దేవదాస్ అనే నౌఖరు మా యింట్లో లేడు."

రహీమ్ మాట్లాడలేదు. అతడివైపు సూటిగా చూశాడు రెడ్డి.

"నీ తమ్ముడు నజీర్ ఎక్కడుంటాడు?"

"నాకు తమ్ముడు లేడు సార్. ఇద్దరు అన్నయ్యలు వున్నారు" అన్నాడు రహీమ్.

జరిగినదంతా జైపాల్ రెడ్డి తన డ్రయివర్‌తో చెప్పాడు. అతడు ఆశ్చర్యంతో విన్నాడు.

"వాడెవడో పెద్ద మోసగాడు సార్!" అన్నాడతను.

"ఇక్కడికొచ్చినతను ఎలా వుంటాడు?"

రహీమ్ వర్ణించాడు. అదే వ్యక్తి తన కారును నడిపాడు. సందేహంలేదు. అంతా అతడు ప్లాన్ ప్రకారం చేశాడు.

జైపాల్ రెడ్డి కారును వెనక్కు తిప్పి పోనిచ్చాడు. యాభై లక్షలు బ్లాక్ మనీ గాలిలో ఎగిరిపోయింది! రేవతి తన జీవితంలో దగ్గరవను!

ఏడుస్తూ రెడ్డి కారును తన యింటికి పోనిచ్చాడు. భార్య అతడివైపు వేగంగా వచ్చింది.

"నేను చెప్పింది నిజమేనా?" అడిగిందామె.

"అక్షరాలా నిజమే. రహీమ్ యింట్లోనే వున్నాడు. అతడికి తమ్ముడు లేడు" అన్నాడతను.

"రహీమ్ ఎందుకు రాలేదు?"

"నా కారు నడిపిన మోసగాడు అతడిని నేను రావద్దన్నానని చెప్పాడట!"

"ఎంత మోసం?" అందామె.

6

కారును కపాలీ టాంక్ పక్కనే వదిలేసి నజీర్ వురఫ్ ధర్మరాజు కిందకు దిగాడు. స్టీరింగ్ వీల్‌నీ, తలుపులనూ రుమాల్తో తుడిచేశాడు. లెదర్ బాగ్ తీసుకొని గబగబా వెళ్ళిపోయాడు.

తెల్లటి యూనిఫామ్‌లో వున్నాడతను. లెదర్ బాగ్ పట్టుకొని కొంతదూరం నడిచాడు.

ఒక బట్టలషాపులోకి వెళ్ళాడతను. ఒక పంచ, టీషర్టు కొన్నాడతను. సమీపంలో వున్న గణపతి లాడ్జిలో కెళ్ళాడతను. గది అద్దెకు తీసుకుని లోపలకు వెళ్ళాడు. తలుపు మూసి తను ధరించిన యూనిఫామ్‌ను విప్పేశాడు. కొత్త పంచ టీషర్టు ధరించాడు.

కాస్సేపు కుర్చీలో కూర్చుని సిగరెట్ వెలిగించాడు. పొగ వదుల్తూ ఆలోచించసాగాడు.

జైపాల్ రెడ్డి వెంటనే మద్రాసు చేరుకోలేడు. యే బస్సులోనో అతడు రావాలి! అతడు మద్రాసు రాగానే రహీమ్ యింటికి వెళ్తాడు! నిజం తెల్సుకుంటాడు. కాని అతడు ఏం చేయగలడు?

జై పాల్ పేరు పొందిన బిల్డింగ్ కంట్రాక్టరు. ఎంతో బ్లాక్ మనీ అతడి దగ్గర వుంది. ఆ దంతా ముందే కనుక్కొని తన ప్లాన్ ప్రకారం అతడు విజయాన్ని సాధించాడు.

అతను గదిలోంచి బయటకు నడిచాడు. యూనిఫామ్ లెదర్ బాగ్ లో వుంది. బయటకు వెళ్ళాడతను. గది తాళంచెవిని లాడ్జి గుమస్తాకు యిచ్చేశాడు.

"నేను వెళ్ళిపోతున్నాను, మళ్ళా రాను" అన్నాడతను.

"ఆల్ రైట్, సార్" అన్నాడు గుమస్తా.

రోడ్డు వారగా ఆటో వుంది. అతను దానిలో ఎక్కి కూర్చున్నాడు. బీడీ పీలుస్తూ డ్రయివర్ వచ్చాడు.

"ఎక్కడికి?"

"చెప్పాలా?"

"తక్కువ దూరమైతే రాను."

"ఎక్కువ దూరమే."

ఆటో కదిలింది. మౌంట్ రోడ్డు ప్రాంతంలో అతడు ఆటో దిగాడు. బస్టాప్ దగ్గర నిలబడ్డాడు. అక్కడ వందలాది ప్రజలు నిలబడి వున్నారు.

సైరన్ మ్రోగిస్తూ పోలీసు వాన్ పక్కనుంచి వెళ్ళిపోయింది. క్షణకాలం అతడు ఉలిక్కిపడ్డాడు. అప్పుడే వచ్చిన బస్సులో ఎక్కాడతను.

ఇరవై నిమిషాల తర్వాత ఒకచోట దిగాడు. ఫర్లాంగు దూరం నడిచాడు ఒక హోటల్లోకి ప్రవేశించి బాగా టిఫిన్ తిన్నాడు. బిల్లు చెల్లించి బయటకు కదిలాడు.

పేవ్ మెంటమ్మట నడవసాగాడు. వైన్ షాపుముందు అతడు ఆగాడు. శాంసన్ రమ్ బాటిల్ కొని లెదర్

బాగ్ లో పెట్టుకున్నాడు.

తన యింటివైపు గబగబా నడిచి వెళ్ళిపోయాడతను.

తాళంతీసి లోపలకు వెళ్ళాడు! సైకిల్ బెల్ విని బయటకు చూశాడు. పోస్టుమన్!

పోస్టుమన్ ఒక ఉత్తరాన్ని అతడికిచ్చాడు. అతడు మరో అడ్రెసు రాసి పోస్టుమన్ కి యిచ్చేశాడు.

"వేదాచలంగారు విజయవాడలో వున్నారు. అక్కడి అడ్రెసు రాశాను. రీడైరక్టు చేయండి" అన్నాడతను.

"మీ పేరు?"

"ధర్మరాజు. నేనీ యింట్లో అద్దెకుంటున్నాను" అన్నాడతను.

పోస్టుమన్ వెళ్ళిపోయాడు. అతడు టైమ్ చూశాడు. తొమ్మిదయింది. అతడు లోపలకు వెళ్ళి తలుపు మూశాడు. పడగ్గదిలోకి నడిచి సోఫాలో చతికిలబడ్డాడు. అలసటతో కాస్సేపు కళ్ళు మూసుకున్నాడు.

కాస్సేపయ్యాక అతడు లెదర్ బాగ్ తెరిచాడు. నోట్లకట్టలను లెక్కపెట్టాడు. యాభై లక్షలుంది. పెద్ద మొత్తం! అతడు సగర్వంగా నోట్లకట్టలవైపు మళ్ళా చూశాడు.

తనుకూడా ధనవంతుడయిపోయాడు! అతడికెంతో ఆనందంగా వుంది. అతడు అమాంతంగా పళ్ళు బిగబట్టాడు. ఎందుకో కోపంగా చూశాడు.

రమ్ బాటిల్ తెరిచి గ్లాసులో రమ్ పోసుకుని, నీళ్ళు కలిపి గడగడ తాగేశాడు.

రమ్ మండుతూ గొంతులోంచి దిగిపోయింది. అతడు మరో సిగరెట్ ముట్టించాడు.

7

తన యింట్లోని హాల్లో జై పాల్ రెడ్డి యిటూ అటూ పచార్లు చేస్తున్నాడు. అతడి భార్య సోఫాలో కూర్చుని వుంది.

"కారును ఎవరో దొంగిలించారని పోలీస్ రిపోర్టు యివ్వండి" అంది భార్య.

అతడు రిసీవర్ యెత్తాడు. పోలీసుస్టేషన్ నంబరు తిప్పాడు.

"రాయపేట పోలీస్ స్టేషన్" అందొక కంఠం అటు వైపునుంచి.

"ఇన్ స్పెక్టర్ రామన్ వున్నారా?"

"వుండండి సార్."

కాస్సేపయ్యాక ఇన్ స్పెక్టర్ రామన్ కంఠం అటు వైపునుంచి వినబడింది.

"ఇన్ స్పెక్టర్ రామన్ హియర్!"

"మైడియర్ ఫ్రెండ్, నేను జై పాల్ రెడ్డిని."

"గుడ్ మార్నింగ్, చెప్పండి."

"నా అంబాసిడర్ కారును యెవరో దొంగిలించారు. హోటల్ చోళాకు వెళ్ళి బయటకొచ్చి చూసేసరికి కారు లేదు. టాక్సీలో యింటికొచ్చాను" అని అతడు కారు నంబరు చెప్పాడు.

"ఎప్పుడు పోయింది?"

"ఇవాళ ప్రొద్దుట ఆరు తర్వాత."

"ఆ కారుకోసం మేం వెతుకుతాం. ఏదేనా తెలిస్తే మీకు చెప్తాను" అన్నాడు ఇన్ స్పెక్టర్.

"థాంక్స్, మై ఫ్రెండ్" అని రెడ్డి రిసీవర్ పెట్టేశాడు.

అతడి భార్య సోఫాలోంచి లేచింది.

"ఇన్‌స్పెక్టర్‌కి మీరు నిజం చెప్పలేదు. ఎందుకలా చెప్పారు?" అందామె.

"పెద్ద కంట్రాక్ట్ కోసం నేను బెంగుళూరు బయ లేరాను. ఆ విషయం పోలీసులకు తెలియడం నాకిష్టం లేదు."

"తెలిస్తే ఏమవుతుంది?"

"నాకంటె ముందు కామత్ బెంగుళూరు వెళ్ళి ఆ కంట్రాక్టును సంపాదిస్తాడు. కామత్‌కీ, నాకూ పోటీగా!"

"ఓ, అదా" అందామె.

"నేను చెప్పేది వింటూ వుండు. నువ్వు పిచ్చి ప్రశ్నలు వేయకు" అన్నాడతను.

అరగంట గడిచిపోయింది.

"మీ లెదర్ బాగ్ కారులోనే వుందా?"

"వుంది."

"అందులో యేదైనా డబ్బుందా?"

"లేదు—కాగితాలు మాత్రం వున్నాయి" అబద్ధమాడేడతను.

తను నడిపే కంపెనీ ఆమె తండ్రిది. మామగారు పోయాక ఆ కంపెనీని తను నడుపుతున్నాడు. తన భార్యతో ఏదేనా చెప్తే ఆమె వెయ్యి ప్రశ్నలు వేస్తుంది. ఏదో జవాబిచ్చిందాకా తనని చంపుకు తింటుంది.

టెలిఫోన్ మ్రోగింది. అతడు రిసీవర్ని అందుకున్నాడు.

"జై పాల్ రెడ్డి స్పీకింగ్" అన్నాడతను.

"ఇన్‌స్పెక్టర్ రామన్ హియర్! కపాలీ టాంక్ పక్కన మీ కారు మాకు దొరికింది. వెంటనే అక్కడకు రండి" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"వస్తున్నాను" అన్నాడు రెడ్డి.

ఫియట్ కారును రహీమ్ పోనిస్తున్నాడు. జై పాల్ రెడ్డి వెనక కూర్చున్నాడు.

"మీ యింటికి వచ్చిన వాడిని యింతకుముందు ఎప్పుడేనా చూశావా?"

"మీ యింటిముందు అతడిని రెండుమూడుసార్లు చూశాను, సార్. అందుకే మీ నౌఖరు అనుకున్నాను" అన్నాడు రహీమ్.

కపాలీ టాంక్ పక్కనే కారు ఆగింది. ఇన్‌స్పెక్టర్ రామన్ నవ్వుతూ అతడివంక చూశాడు.

"ఇది మీ కారే!" అన్నాడు రామన్.

"సందేహం లేదు" అన్నాడు రెడ్డి.

"ఇటువంటి దొంగతనాలు పట్నంలో తరచు జరుగుతున్నాయి. ఏ యువకుడో ఈ కారును దొంగిలించి తన గర్ల్ ఫ్రెండ్‌ను బీచ్‌కి తీసుకువెళ్ళి వుంటాడు. తర్వాత కారును వదిలేసి వాళ్ళు వెళ్ళిపోయి వుండాలి" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"అలాగే జరిగుండాలి" అన్నాడు రెడ్డి.

"మరికొన్ని ఫార్మాలిటీస్ అయ్యాక కారును మీకు యిచ్చేస్తాం. మళ్ళా మీకు ఫోన్ చేస్తాను" అన్నాడు ఇన్‌స్పెక్టర్ రామన్.

"చాలా థాంక్స్, మై ఫ్రెండ్" అని రెడ్డి తన కారులో కూర్చున్నాడు.

రహీమ్ కారును పోనిచ్చాడు.

8

హరిప్రసాద్, సుజాత పొద్దుటే టిఫిన్ తింటున్నారు. అతడు కూతురివైపు నవ్వుతూ చూశాడు.

"అమ్మాయి, గుడ్ న్యూస్" అన్నాడతను.

ఆమె అతడివంక చూసింది.

"నా మేనల్లుడు రామం న్యూయార్క్ నుంచి త్వరలో రాబోతున్నాడు. అతను నిన్ను పెళ్ళాడాలని నేనూ, చెల్లెలూ ఎప్పుడూ అనుకునేవాళ్ళం."

"నా పెళ్ళి యిప్పుడే ఎందుకు నాన్నా?" అందామె.

"అమ్మాయి సంవత్సరాలు దొర్లి పోతున్నాయి. రామాన్ని నేనే అమెరికా పంపాను. అతడు నీకు అన్ని విధాలా సరైన వరుడు!"

"మిమ్మల్ని వదిలి నేను అమెరికా వెళ్ళను, నాన్నా" అందామె.

"అతడూ వెళ్ళడు. పెళ్ళయిపోక నా ఫ్యాక్టరీలను చూస్తూ వుంటాడు."

"ఎప్పుడొస్తాడతను?"

"ఇంకా తెలియదు. కేబుల్ యిస్తాడు. అప్పుడు నువ్వు ఏరోడ్రోమ్‌కి వెళ్ళి అతడిని యిక్కడకు తీసుకు రావాలి."

హరిప్రసాద్ హాట్ కాఫీ తాగాడు. ఆమె బూస్టు సేవించింది.

"అతడు అమెరికా వెళ్ళి పదేళ్ళు దాటింది. అతడిని పోల్చడం కూడా కష్టం" అన్నాడతను.

"మనం అంతగా మారలేదుగా! అతడు మన్ని సులువుగా పోల్చగలడు" అందామె.

"గుడ్ ఐడియా" అన్నాడు హరిప్రసాద్ కూతురు బుగ్గను నిమురూ.

ఆనాడు మూడింటికే సుజాత లేడీస్ క్లబ్బుకు వెళ్ళింది. టెన్నిస్ సింగిల్స్ పోటీలో మిస్ మేరీ నెగ్గింది.

అందరూ ఆమెకు అభినందనలు అందజేశారు.

"ఈ సంవత్సరంకూడా నువ్వే నెగ్గావు. కంగ్రాట్స్!" ంది సుజాత.

"వచ్చే సంవత్సరంకూడా నెగ్గాలని నా ఆశ" అంది మేరీ.

"నీతో పోటీగా ఆడేవాళ్ళు లేనంతకాలం మన క్లబ్ చాంపియన్ నువ్వే" అంది శ్రీప్రియ.

"పద్మ బాగా ఆడుతుంది" అంది మేరీ.

"ఎదురుగా నిన్ను చూసేసరికి పద్మ ఆట సగం ఎగిరి పోతుంది. నువ్వు హిప్నాటిస్టులా ఆమెను లొంగదీస్తావు!" అంది రమ.

కప్పులు ఇవ్వడం పూర్తి అయ్యాక అందరూ సుజాత కారులో బీచ్‌కి వెళ్ళారు. డ్రయివర్ కూనయ్య కారు లోనే కూర్చుని వుండిపోయాడు.

బీచ్‌లో మహా చలిగా వుంది. అందరూ యిసుకలో కూర్చున్నారు. అర్ధ చంద్రుడు ఆకాశంలో కదులు న్నాడు.

"ఎవరేనా మంచి కథ చెప్పండి" అంది రమ.

"రియల్ రొమాన్స్" అంది పద్మ.

"ట్రూ స్టోరీస్ అంటే నాకిష్టం" అంది సుజాత.

మేరీ ఆమెవైపు నవ్వుతూ చూసింది.

"ఒక ట్రూ స్టోరీ చెప్తాను, నువ్వు ఏమీ అనుకోక పోతే!" అంది మేరీ.

"నేనేమీ అనుకోను" అంది సుజాత.

సముద్రపు హోరు భయంకరంగా వినిపిస్తోంది. మేరీ కథకోసం వాళ్ళు ఎదురు చూస్తున్నారు.

"సుజాత డ్రయివర్ గోపీ నన్ను ఎంతగానో ఆక

రించాడు. చాలాసార్లు లేడీస్ క్లబ్‌లో అతడితో నేను మాట్లాడాను. తటాలున అతడు రావడం మానేసేసరికి నేను చాలా బాధపడ్డాను. అతడు ఏమయ్యాడు? అతడి కోసం వెతకసాగాను. కాని ఎక్కడా అతడు నాకు కనపడలేదు" అంది మేరీ.

"ఇదేం కథ?" అంది సుజాత.

"వినండి. తర్వాత మీకే నచ్చుతుంది."

"కమాన్ చెప్పు" అంది శ్రీప్రియ.

"ఒక దిన పత్రికలో ప్రకటన వేయించాను. ఒకప్పుడు సుజాత డ్రయివర్‌గా వున్న గోపీతో ఒక యువతి మాట్లాడాలి. రాక్సీ టాకీస్ పక్కనున్న పోస్టుబాక్సు దగ్గర ఆదివారం పన్నెండింటికి ఆ యువతి నిలబడి వుంటుంది. గోపీ ఎక్కడున్నా అక్కడకు రావలెను అని ప్రకటనలో చెప్పాను."

"గమ్మత్తుగా వుంది" అంది రమ.

"గోపీ వచ్చాడా?" అడిగింది సుజాత.

"అతడు రాలేదు కాని మరో వ్యక్తి ధర్మరాజు వచ్చి నన్ను కలుసుకున్నాడు. హాస్పిటల్లో తన పక్క పరుపుమీద గోపీ వుండేవాడని ధర్మరాజు చెప్పాడు. గాయాలతో అతడు మరణించాడట. తన కథంతా అతడు ధర్మరాజుకు చెప్పాడట. అందుకే గోపీ పేరు పత్రికలో చూడగానే ధర్మరాజు ఆ పోస్టుబాక్సు దగ్గరకు వచ్చాడు."

"గోపీ అతడితో ఏం చెప్పాడు?" అడిగింది సుజాత.

"నువ్వు అతడిని కవ్వించి, కౌగిలించుకొని, ఎన్నిసార్లు ముద్దుపెట్టుకున్నా వూరుకుని యింటికెళ్లాక అతడిని చావగొట్టించావట!" అంది మేరీ.

"అన్యాయం!" అంది శ్రీప్రియ.

"అంతా అబద్ధం" అంది సుజాత.

"ఆ ధర్మరాజు ఎవరు?" అంది పద్మ.

"హాస్పిటల్లో గోపీకి ధర్మరాజు స్నేహితుడయ్యాడు. గోపీ ప్రాణాన్ని బలితీసుకున్న వాళ్ళమీద తన పగ తీర్చుకుంటానన్నాడు ధర్మరాజు" అంది మేరీ.

"ధర్మరాజు ఎక్కడుంటాడు?" అడిగింది సుజాత.

"ఎంత అడిగినా అతడు అడ్రెసు చెప్పలేదు" అంది మేరీ.

"పాపం, గోపీ చచ్చిపోయాడన్నమాట!" అంది శ్రీప్రియ.

"అదే విచిత్రంగా వుంది. ధర్మరాజు చెప్పిన హాస్పిటల్ కి నేను వెళ్ళి గోపీ గురించి దర్యాప్తు చేశాను. గోపీ అనేవాడెవడూ ఆ హాస్పిటల్లో చేరలేదనీ, చావలేదనీ వాళ్ళు అన్నారు."

"డిటెక్టివ్ గా పని చేశావన్నమాట" అంది రమ.

"హాస్పిటల్ వాళ్ళు చెప్పింది ధర్మరాజు చెప్పిన దానికి విరుద్ధంగా వుంది. ఎవరో అబద్ధం ఆడుతున్నారనిపించింది" అంది మేరీ.

"ఇద్దరూ చెప్పిన దానిలో నిజం దాగివుందేమో! ఇంకా దర్యాప్తు చేసి నువ్వు నిజాన్ని నిరూపించాలి" అంది శ్రీప్రియ.

"దానికేంగాని నా పెళ్ళి సెటిల్ అయిపోయింది" అంది సుజాత.

"ఎవరితో?"

"రామంతో. అతను న్యూయార్క్ లో వున్నాడు. త్వరలో యిండియాకు ప్లేన్ లో వస్తాడు."

"ఎప్పుడొస్తాడు?" అడిగింది మేరీ.

"వచ్చేముందు కేబిల్ యిస్తాడు."

"మమ్మల్ని వదిలి నువ్వు అమెరికా పోతావా?" అడిగింది శ్రీప్రియ:

"అమెరికా వదలి అతడు యిక్కడే వుంటాడు, మా యింట్లో."

"ఫైన్" అంది రమ.

"అతడు వచ్చినపుడు యేరోడ్రోమ్‌కి మనందరం వెళ్దాం" అంది పద్మ.

"మనందర్నీ చూసి, హడలిపోయి, అతడు మళ్ళీ అమెరికా పారిపోతాడు!" అంది శ్రీప్రియ.

సుజాత నవ్వింది.

"బావ అమెరికా వెళ్ళి పదేళ్ళయింది. నేను అతడిని పోల్చలేను. అతడే నన్ను పోల్చాలి!" అంది సుజాత.

"మీ నాన్నగారు పోలుస్తారులే" అంది మేరీ.

"ఆయనా పోల్చలేరు" అంది సుజాత.

"పది ఏళ్ళు అమెరికాలో వున్న మనిషి బాగా మారిపోతాడు. వేష భాషల్లో రూపంలో ఎంతో మార్పు వుంటుంది" అంది మేరీ.

"అందుకే అతడు నన్ను పోల్చడం సులువన్నాను" అంది సుజాత నవ్వుతూ.

9

హరిప్రసాద్ టెలిఫోన్‌లో మాట్లాడి ఉషారుగా "సుజాతా!" అని పిల్చాడు.

సుజాత అతడి దగ్గరకు నవ్వుతూ వెళ్ళింది.

"అమ్మాయి, రామం వచ్చేశాడు. బొంబేలో వున్నాడు. అక్కడినుండి ఎస్.టి.డి. కాల్ చేసి నాతో

మాట్లాడాడు. ఇవాళ సాయంత్రం ఫ్లయిట్‌లో అతడు వస్తున్నాడు. ప్లేను 6కి వస్తుంది" అన్నాడు హరిప్రసాద్.

"నాన్నా. మీరూ వస్తారా?"

"నాకోసం ఒక పార్టీ పారిశ్రామిక వేత్త వస్తున్నాడు. నేను రాలేను. నువ్వే వెళ్ళి అతడిని యింటికి తీసుకురావాలి" అన్నాడతను.

"అలాగే నాన్నా" అందామె.

తన గది పక్కనున్న గదిని ఆమె శుభ్రం చేయించింది. రామం ఆ గదిలో వుంటాడు. ఆమె నీట్‌గా తయారైంది. నాలుగింటికి బయల్దేరి ఏరోడ్రోమ్‌కి కారులో వెళ్ళింది.

డ్రయివర్ కూనయ్య కారును మెల్లిగా పోనిచ్చాడు. అరగంటలో కారు యేరోడ్రోమ్‌కి చేరుకుంది. ఆమె కిందకు దిగింది.

సూటూ, బూటూ ధరించిన ఒకతను ఆమె వంక పరీక్షగా చూశాడు. అతడి పక్కనే ఒక లెదర్ బాక్స్, ఏర్ బాగ్ వున్నాయి.

ఆమె దగ్గరవగానే "హలో, సుజీ!" అని అరిచాడు.

ఆమె అతడివంక చూసింది.

"సుజీ, నేను ప్లేన్‌లోంచి దిగి అరగంట దాటింది. నన్ను పోల్చలేవా?" అన్నాడతను.

"రామం మీరేనా?" అందామె.

"ఫైన్, ఐయామ్ రామమ్! బాక్ టు ఇండియా ఫ్రమ్ న్యూయార్క్! అంకుల్ ఎలా వున్నారు?"

"నాన్న బాగున్నారు పదండి, మన కారులో వెళ్దాం" అందామె.

కూనయ్య అతడి సామానులను కారు డిక్కీలో

పెట్టాడు. ఇద్దరూ వెనక సీటుమీద కూర్చున్నారు. కూనయ్య కారును పోనిచ్చాడు.

"నువ్వు లవ్‌లీ డేమ్‌గా మారిపోయావు. యూ ఆర్ బ్యూటిఫుల్!" అని అతడామెను కౌగలించుకున్నాడు.

ఆమె నవ్వింది. అతడామె పెదిమలను ముద్దెట్టుకున్నాడు.

"స్వీట్ లిప్స్" అన్నాడతను.

కారు మెల్లిగా కదుల్తోంది.

"ఎవడీ ఓల్డు బాండికూట్?" అడిగాడతను.

"డ్రయివర్ కూనయ్య. చాలా ఏళ్ళనుంచి మా దగ్గర పనిచేస్తున్నాడు" అందామె.

"అతడు ఎడ్లబండిని నడపాలి, నాట్ ఎ కార్! బ్లడీ, స్టాప్" అన్నాడతను.

కూనయ్య కారును ఆపాడు.

"ముందుకు పద" అన్నాడతను సుజాతతో.

"సిట్ బాక్" అన్నాడతను డ్రయివర్‌తో.

కూనయ్య వెనక కూర్చున్నాడు. అతడు కారును విమానంలా పోనిచ్చాడు. భయంతో సుజాత అతడికి దగ్గరగా జరిగింది. ఆమెను ఒకచేత్తో పట్టుకొని కారును పోనిచ్చాడతను.

"మీరు చాలా ఫాస్ట్‌గా డ్రయివ్ చేస్తారు" అందామె.

"అమెరికాలో మేం ఫాస్ట్‌గా ఆలోచిస్తాం, వేగంగా పనిచేస్తాం. వుయ్ ఆల్సో డై ఫాస్ట్!" అన్నాడతను నవ్వుతూ.

ఇంటి ముందు అతడు కారును ఆపి దిగాడు. డార్క్ గ్లాసెస్ ధరించాడతను. తలమీద ఫెల్టు హేట్ వుంది.

హరిప్రసాద్ అతడివైపు నవ్వుతూ వచ్చాడు. అతడిని ఎత్తి గిరగిరా తిప్పి నేలమీద నిలబెట్టాడతను.

"హలో అంకుల్! హలో అంకుల్!" అర్చాడతను.

హరిప్రసాద్ కళ్ళు తిరుగుతున్నాయి.

"అమ్మాయి, రామాన్ని పైకి తీసుకెళ్ళు!" అని వరండాలో వున్న కుర్చీలో కూలిపోయాడతను.

"పైకి వెళ్దాం పదండి" అంది సుజాత.

"ష్యూర్, మెడియర్" అన్నాడతను.

సుజాత వెనకనే విజిల్ చేస్తూ అతడు మెట్లు ఎక్కాడు. ఒక గదిలోకి వాళ్ళు వెళ్ళారు.

"మీ గది" అందామె.

"ఫైన్" అన్నాడతను.

ఆమెను పట్టుకుని సోఫాలో కూర్చున్నాడు. ఆమె కళ్ళలోకి సూటిగా చూశాడు.

"లవ్‌లీ కళ్ళు! గోల్డెన్ బేబీ!" అని ఆమెను పదేపదే ముద్దెట్టుకున్నాడతను.

ఆమె ఊపిరాడక వుక్కిరిబిక్కిరైంది.

"ఇప్పుడే వస్తాను" అని ఆమె బయటకు పరుగెత్తింది.

10

వంటామె ముందుకు వెళ్ళింది సుజాత.

"పైకి టిఫిన్, కాఫీ పట్టుకెళ్ళి యివ్వండి" అంది సుజాత.

"అలాగేనమ్మా!" అంది వంటామె.

పైకి వెళ్ళిన వంటామె భయపడ్తూ కిందకు పరుగెత్తుకొచ్చింది. ట్రేను సుజాతకిచ్చింది.

"అమ్మా, నువ్వే పట్టుకెళ్ళు! అతడు నా చెయ్యి పట్టుకున్నాడు. నా భర్త పోయాక యెవ్వరూ నామీద

చెయ్యి వెయ్యలేదు" అందామె విచారవదనంతో.

"మీ రేమీ అనుకోకండి! ఆయన అమెరికా మనిషి. అక్కడ అందరూ అలాగే వుంటారు" అంది సుజాత.

మరేం గత్యంతరంలేక సుజాత ట్రేను పట్టుకొని పైకి వెళ్ళింది.

అతడు అండర్ వేర్‌తో అద్దం ముందు నిలబడి ఎలక్ట్రిక్ షేవర్‌తో గడ్డం గీసుకుంటున్నాడు.

అతడు వెనుదిరిగి ఆమె వంక చూశాడు.

"హలో, డార్లింగ్!" అని ఆమెను యెడంచేత్తో ఎత్తేశాడు.

చేతిలోని ట్రే కిందపడకుండా వుండేందుకు ఆమె ముప్పతిప్పలూ పడింది. అతడి రెండో చేతిలో ఎలక్ట్రిక్ షేవర్ వుంది.

అలాగే పైకెత్తి అతడామెను ముద్దెట్టుకున్నాడు.

"హనీ స్వీట్!" అన్నాడతను.

"నన్ను వదలండి, ప్లీజ్" అందామె.

"లిటిల్ బర్డ్, భయమా? అడిగాడతను.

ఆమె నవ్వుతూ అతడివైపు చూసింది.

"మీరు చేసేదానికి ఒక టైముంది. ఇప్పుడు కాదు" అందామె.

"ఆల్ టైమ్స్ గుడ్ ఫర్ లవ్ మేకింగ్" అన్నాడతను.

అతడామెను వదిలేశాడు. టేబుల్ మీద ట్రే పెట్టి ఆమె వెళ్ళిపోయింది.

"టిఫిన్ తిని, కాఫీ తాగండి" అని గది బయట నుంచి చెప్పింది.

అతడు జవాబివ్వలేదు. ఆమె వెళ్ళిపోయింది.

సుజాత టైమ్ చూసింది. తొమ్మిది దాటింది. తండ్రి వైపు ఆమె చూసింది.

"నాన్నా, మనం డిన్నర్‌కి వెళ్దామా?" అందామె.

"నేను తర్వాత తింటానమ్మా. రాముం అమెరికన్ చేష్టలను నేను భరించలేనమ్మా. అతడు నీకాబోయే భర్త. నువ్వు అతడితో సర్దుకుపోవాలి" అన్నాడు హరిప్రసాద్.

"ఆయన దగ్గర కెళ్ళడం నాకు భయంగా వుంది నాన్నా" అందామె.

"అమెరికా వాళ్లు కొంచెం మోటుగా వుంటారు. వాళ్ళు దూసుకుపోతూ వుంటారు. ఆ విధమైన జీవితానికి నువ్వు అడ్జస్టు కావాలి" అన్నాడతను.

"అలాగే నాన్నా" అందామె.

హరిప్రసాద్ సంతోషించాడు. తన గదికి భోజనం తెమ్మని వంటామెతో చెప్పాడు.

పైకి వెళ్ళి సుజాత గాభరాగా కిందకు వచ్చింది.

"అమ్మాయి, ఏమైంది?" అడిగాడు తండ్రి.

"ఆయన విస్కీ తాగుతున్నారు."

"అమెరికాలో అందరూ తాగుతారు, మనం మంచి నీళ్ళు తాగినట్టు" అన్నాడు తండ్రి.

"ఆయన నాకొక శనీశ్వరుడిలా దాపురించారు" అందామె.

"కొంత అలవాటుపడ్డాక అతనే ఈశ్వరుడవుతాడు" అన్నాడు హరిప్రసాద్.

సుజాత అతడి పక్కనే డైనింగ్ రూమ్‌లో కూర్చుంది. అతడు బాటిల్ని తనకూడా తెచ్చాడు. తింటూ మధ్యలో తాగుతూనే వున్నాడు.

"ఇండియన్ ఫుడ్ తిని పదేళ్ళు దాటింది!" అన్నాడతను.

ఆమె తొందరగా తినేసి చెయ్యి కడుక్కుంది.

"అప్పుడే తినేశావా? నేనిప్పుడే ప్రారంభించాను" అన్నాడతను.

"ఆకలిగా లేదు" అందామె.

"డోంట్ బాదర్! నీకు ఆకలి కల్గేలా నేను చూస్తాను" అన్నాడతను.

ఆమెను తన దగ్గరగా రమ్మన్నాడు. ఆమె వచ్చింది. అమాంతంగా ఆమె పెదిమలను ముద్దెట్టుకున్నాడు.

"ఇక్కడొద్దు!" అందామె.

"ఎందువలన?"

"వంటామె వుంది."

"మనల్ని చూసి ఓల్డు లేడీ ఆనందిస్తుంది" అన్నాడతను.

అతడు భోజనం ముగించేసరికి పదకొండు కావస్తోంది. ఆవులిస్తూ కూర్చుంది సుజాత.

"మీరు పైకి వెళ్ళండి. మళ్ళా రేపు కల్సుకుందాం" అందామె.

అతడి చేయి ఆమె నడుమును చుట్టేసింది.

"వంటామె పిలుస్తోంది. మీరు పైకి వెళ్ళండి, వస్తాను" అందామె.

అతడు మెట్లెక్కాడు. కాస్సేపు హాల్లో నిలబడి ఆమె తన గదికి వెళ్ళి పడుకుంది.

11

అర్ధరాత్రి!

ఏదో గట్టిగా శరీరానికి తగిలింది. హరిప్రసాద్ గాఢ

రాగా లేచాడు.

"లేవరా, డోంగ్ రాస్కెల్!" అర్చారెవరో.

హరిప్రసాద్ కిందకు చూశాడు. మంచం పక్కనున్న అతడివైపు చూశాడు.

"రామం, ఏమిట్రా యిది? ఆ కమ్చా యెందుకు?" అన్నాడు హరిప్రసాద్.

అతడు పళ్లు పటపట కొరికాడు. కమ్చా హరిప్రసాద్ వీపుమీద ఛళ్ళుమంది.

"నీ కూతురు గదికి పద!" అర్చాడతను.

"అమెరికా పంపించి నిన్ను యిందుకే చదివించేన్రా రామం? కళ్ళు తెరువు! తప్ప తాగి యిలా చేయడం అన్యాయం" అన్నాడు హరిప్రసాద్.

"నేను నిషాలో లేను. కదులు రాస్కెల్!" అర్చాడతను.

హరిప్రసాద్ కూతురి గదివైపు నడిచాడు.

తలుపు మూసివుంది.

"తెరవమను!"

హరిప్రసాద్ తలుపు తట్టి తెరవమన్నాడు.

ఆమె తలుపు తెర్చింది.

కమ్చా పైకి లేచి హరిప్రసాద్ మీద దిగింది. అతడు అరుస్తూ గదిలోకి వెళ్ళాడు.

తలుపు మూసి గదిలో నిలబడి తండ్రి, కూతురువైపు అతడు చూశాడు.

"ఏమిటి మీరు చేసేది? నాన్నను కొట్టడానికా యిక్కడికొస్తి?" అడిగిందామె.

"కమ్చాతో కొడ్తే నొప్పెడుతోందా?"

"పెట్టదా?" అందామె.

"ఆనాడు డ్రయివర్ గోపీని కమ్చీతో కొట్టినపుడు నీ తండ్రికిది తెలియదా?" అరిచాడతను.

"గోపీ గురించి మీకెలా తెలుసు" అంది సుజాత.

"ఆనాటి గోపీ నేనే!" అని అతడు తన మేకప్‌ను తీసేశాడు.

హరిప్రసాద్, సుజాత అతడివైపు భయంతో చూస్తున్నారు. గోపీ సూటిగా హరిప్రసాద్ వైపు చూశాడు.

"ధన మదంతో ఆనాడు నన్ను చావగొట్టించావు. నన్ను నీ బానిసలు బీచ్‌లో పడేశారు. ఈనాడు నీకు దిక్కెవరు రాస్కెల్? నా పగ తీర్చుకుంటాను. నీ కూతుర్ని నీముందు రేప్ చేసి వస్తాను! మీ యిద్దర్నీ చావగొట్టి బీచ్‌లో పారేస్తాను" అరిచాడతను.

అతడు సుజాత చెయ్యిపట్టుకొని ముందుకు లాగాడు. హరిప్రసాద్ ఆమెవైపు వెళ్ళబోయాడు. కమ్చీ దెబ్బకు తట్టుకోలేక అతడు కిందపడాడు.

సుజాత చీరను అతడు లాగేశాడు. ఆమె జాకెట్‌ను చింపేశాడు. ఆమె గింజుకుంటోంది. అరుస్తోంది.

గది బయట నౌఖర్లు గుమిగూడారు. ఆయాసపడుతూ మేరీ అక్కడికొచ్చింది. ఆమె తలుపును తట్టింది.

సుజాత నేలమీద పడివుంది. ఆమెను బూటుకాలో తన్నాడతను. హరిప్రసాద్ నేలమీదపడి మూలుగుతున్నాడు.

మళ్ళా యెవరో తలుపును తట్టారు!

అతడు గుమ్మంవైపు వెళ్ళాడు. తలుపును తెరిచాడు. అమాంతంగా మిస్ మేరీ గదిలోకి జొరబడింది. అతడివైపు సూటిగా చూసింది.

"గోపీ ఏం చేస్తున్నావు? ఒకప్పుడు హరిప్రసాద్

నిన్ను హింసించారు సుజాత నిన్ను కవ్వించి, నీతో ఆడి నిన్ను కొట్టించింది. వాళ్ళు ఆనాడు చేసింది తప్పే! ఆనాడు వాళ్ళు చేసిన తప్పే యీనాడు నువ్వు చేస్తున్నావు!" అందామె.

"నేను అమాయకుడిని. వాళ్ళు దోషులు" అన్నాడతను.

మేరీ అతడివైపు ఆప్యాయంగా చూసింది.

"గోపీ, తెలియక వాళ్ళు ఏదో నేరం చేశారు. వాళ్ళను మన్నించు! వాళ్ళ తప్పులను క్షమించడం మూలంగా వాళ్ళలో పరివర్తనను నువ్వు తీసుకురావచ్చు! ఈ లోకంలో ఎవ్వరూ శాశ్వతంగా రాక్షసుడు కాడు. తత్వాలు మారుతూ వుంటాయి. ప్లీస్, నాకోసం, నీ కోసం, వాళ్ళను క్షమించు!" అంది మేరీ.

అతడు కమ్చీని దూరంగా విసిరాడు.

సుజాత లేచి దుస్తులను ధరించింది. హరిప్రసాద్ అతడివైపు విచారవదనంతో చూశాడు.

"గోపీ, ఆనాడు నేను అన్యాయంగా ప్రవర్తించాను. నన్నూ, నా కూతుర్నీ క్షమించు" అన్నాడు హరిప్రసాద్.

సుజాత కన్నీళ్ళతో అతడివైపు చూసింది.

"నేను మిమ్మల్ని పెళ్ళాడ్డానికి సిద్ధంగా వున్నాను" అంది సుజాత.

అతడు ఆమెవైపు సూటిగా చూశాడు.

"మిస్ మేరీ నా కళ్ళు తెరిచింది. సరైన మార్గాన్ని నాకు సూచించింది. ఆమె యీ జీవితంలో నాకు పార్ట్నర్‌గా వుండాలని నా ఆశ" అన్నాడు గోపీ.

"ఈ రాత్రి మీ రిద్దరూ యిక్కడే వుండండి.

గతాన్ని పూర్తిగా మర్చిపోదాం" అన్నాడు హరి ప్రసాద్.

గోపీ పక్కనున్న మేరీ చేయి పట్టుకున్నాడు.

"గతాన్ని మర్చిపోయి యిటుపైన మనం మనుషులుగా జీవించుదాం" అన్నాడు గోపీ.

గోపీ, మిస్ మేరీ పక్క గదిలోకి వెళ్ళారు. హరి ప్రసాద్, సుజాత వాళ్ళకు గుడ్ నైట్ చెప్పి, వాళ్ళ గదులకు వెళ్ళిపోయారు.

—:అ యి పో యి ం ది:—